డైనమిక్
# జనం వాయిస్
RNI NO: TGTEL/26/A0383
తెలుగు దినపత్రిక
DYNAMIC JANAMVOICE
WWW.JANAMVOICE.COM

విలేకరులు కావలెను..
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనాత్మకమైన వార్త కథనాలతో వెలువడుతున్న డైనమిక్ *జనం వాయిస్* తెలుగు దినపత్రిక కు విలేకరులు కావలెను.అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత... కొత్త వారికి అవకాశం..
సంప్రదించండి: 8121158069

| పెద్దపల్లి | మంగళవారం | 10 -02 -2026 | సంపుటి: 01 | సంచిక : 23 | పేజీలు : 08 | వెల :02/- |
|---|---|---|---|---|---|---|
| Peddapalli | Tuesday | 10 -02-2026 | Volume: 01 | Issue: 23 | Pages: 08 | Cost :02/- |




## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు

- ఫిబ్రవరి 11న పోలింగ్ 13న కౌంటింగ్.
- వెబ్‌కాస్టింగ్‌తో పటిష్ట నిఘా.
- భారీ బందోబస్తు, మద్యం దుకాణాల మూసివేత.

**జనం వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. కొద్దిరోజులుగా గల్లీల్లో వినిపించిన మైకుల హోరు, పార్టీల ప్రచార జోరు పూర్తిగా ఆగిపోయాయి. ఇక పోలింగ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. 13న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. మిగతా 2 లో...

## సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు



- కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద రాస్తారోకో.
- నాగార్జున సాగర్ నుంచి నీళ్లు విడుదల చేయాలని డిమాండ్.

## మందు బాబులకు బ్యాడ్ న్యూస్

- ఫిబ్రవరి 11 వరకు మద్యం షాపులు, బార్లు మూసివేత.
- ఫలితాల రోజు ఫిబ్రవరి 13న కూడా ఆంక్షలు.




## ఎన్నికల ప్రచారం... కానిస్టేబుల్ సస్పెన్షన్

- విధులకు గైర్హాజరు ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై చర్య.
- భార్య గీతాంజలి నిరసన.



జనం వాయిస్, చేర్యాల: ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతూ, చేర్యాల మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న తన భార్యకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నట్లు ఆధారాలతో రుజువుకావడంతో సిద్దిపేట జిల్లా కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కె. రమేశ్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, పోలీసు ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన వంటి కారణాలతో ఈ చర్య తీసుకున్నట్లు సీపీ సాధన రష్మీ పెరుమాళ్ తెలిపారు. చేర్యాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కానిస్టేబుల్ రమేశ్ తన విధులకు హాజరుకాకుండా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు పోలీసు శాఖకు సమాచారం అందింది. దీనిపై విచారణ చేపట్టిన మిగతా 2 లో...

## హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం



- కేటీఆర్ తీవ్ర విమర్శలు.
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ ఫైర్.
- కేసీఆర్‌పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు.

**జనం వాయిస్, భూపాలపల్లి:** అన్న ఎన్టీఆర్, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌లను చూశామని, కానీ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంటి సీఎంను మాత్రం తాము ఎప్పుడూ చూడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ మిగతా 2 లో...

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభాల యత్నం?

- గజ్వేల్ సిరిసిల్లలో భారీ పట్టివేతలు.
- బీఆర్ఎస్ అభ్యర్థుల ఇళ్లలో మద్యం, నిత్యావసరాలు సీజ్.





## సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘానిక బీఆర్ఎస్ ఫిర్యాదు.
- ప్రభుత్వ సభల్లో కాంగ్రెస్ ప్రచారం ఆరోపణ.
- ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై చర్యల డిమాండ్.
- రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించిన బీఆర్ఎస్ నేతలు.

## బీజేపీబీ ఆర్ఎస్ మధ్య అవగాహన ఆరోపణ

- కరీంనగర్ రాజకీయాల్లో పరస్పర ఒప్పందాలు.
- పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు.
- బండి సంజయ్ వ్యాఖ్యలకు కౌంటర్.
- జిల్లా అభివృద్ధిపై కాంగ్రెస్ ఫోకస్.

**జనం వాయిస్, కరీంనగర్:** కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మిగతా 3 లో...





## కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి. అభివృద్ధికి సహకరించండి.

- జమ్మికుంట ఎన్నికల ప్రచారం లో మంత్రి శ్రీధర్ బాబు.

## మున్సిపల్ ఎన్నికల ఎఫెక్ట్

- విద్యార్థులకు వరుస సెలవుల అవకాశం.



# ఎడిటోరియల్

## కొత్త వ్యాధిగా మారుతున్న ఒంటరితనం.

**- జనసమూహాల మధ్య కూడా పెరుగుతున్న మానసిక ఖాళీ.**

**జనం వాయిస్, ఎడిటోరియల్:**

ఒకప్పుడు ఒంటరితనం అంటే ఒంటరిగా ఉండటమే అనుకునేవారు. నేడు మాత్రం జనాలతో నిండిన జీవితాల్లో కూడా ఒంటరితనం పెరుగుతోంది. ఇంట్లో కుటుంబం ఉన్నా, చుట్టూ స్నేహితులు ఉన్నా, కార్యాలయాల్లో సహచరులు ఉన్నా మనసు మాత్రం ఖాళీగా మారిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ మార్పు ఒంటరితనాన్ని ఒక వ్యక్తిగత భావనగా కాకుండా, సమాజాన్ని ప్రభావితం చేసే కొత్త వ్యాధిగా మార్చుతోందన్న ఆందోళన పెరుగుతోంది. ఆధునిక జీవనశైలి ఈ ఒంటరితనానికి ప్రధాన కారణంగా మారింది. వేగవంతమైన జీవితం, ఉద్యోగ ఒత్తిళ్లు, లక్ష్యాల వెనక పరుగులు ఇవన్నీ మనుషులను బిజీగా ఉంచుతున్నాయి. కానీ ఈ బిజీలో భావాలను పంచుకునే సమయం తగ్గిపోతోంది. మాటలు తగ్గుతున్నాయి, వినే మనసులు అరుదవుతున్నాయి. ఫలితంగా వ్యక్తులు తమ బాధను తమలోనే దాచుకుంటున్నారు.

డిజిటల్ ప్రపంచం మనుషులను దగ్గర చేసిందన్న భావన ఉన్నా, వాస్తవానికి భావోద్వేగ దూరాన్ని పెంచుతోందన్న వాదన బలంగా వినిపిస్తోంది. సందేశాలు క్షణాల్లో చేరుతున్నా, మనసులు మాత్రం చేరడం లేదు. వందలాది పరిచయాలు ఉన్నా, మనసు చెప్పుకునే ఒక్కరు కూడా లేకపోవడం నేటి విరోధాభాసం. సామాజిక మాధ్యమాల్లో కనిపించే చిరునవ్వుల వెనుక, ఒంటరితనం దాగి ఉండటం ఇప్పుడు సాధారణమైపోయింది.

యువతలో ఒంటరితనం మరింత తీవ్రంగా కనిపిస్తోంది. చదువు, ఉద్యోగం, భవిష్యత్తుపై ఒత్తిడి, సమాజం పెట్టే అంచనాలుఇవన్నీ యువ మనసులను కుంగదీస్తున్నాయి. తమ భావాలను చెప్పుకుంటే బలహీనులమవుతామన్న భయం వారిని మౌనంగా మారుస్తోంది. ఈ మౌనం క్రమంగా ఆందోళనకు, మానసిక అలసటకు దారి తీస్తోంది. వృద్ధుల్లో కూడా ఒంటరితనం పెద్ద సమస్యగా మారుతోంది. పిల్లలు ఉద్యోగాల కోసం దూరంగా ఉండటం, కుటుంబ వ్యవస్థలో మార్పులు, సమయం కేటాయించలేని పరిస్థితులు వృద్ధులను భావోద్వేగంగా ఒంటరిగా మారుస్తున్నాయి. శారీరకంగా బలహీనత ఉన్నా, మానసికంగా మాట్లాడే వ్యక్తి లేకపోవడం వారిని మరింత కుంగదీస్తోంది. ఒంటరితనం ప్రభావం కేవలం మనసుతోనే ఆగిపోవడం లేదు. ఇది శారీరక ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతోందన్న విషయాన్ని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిరంతర ఒంటరితనం నిద్రలేమి, రక్తపోటు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలకు దారి తీస్తోంది. అంటే ఇది కేవలం భావోద్వేగ సమస్య కాదు, ఆరోగ్య సమస్యగా కూడా మారుతోంది. ఈ పరిస్థితికి పరిష్కారం ఎక్కడ ఉంది అన్న ప్రశ్న ఇప్పుడు అత్యంత కీలకం. ఒంటరితనాన్ని వ్యక్తిగత బలహీనతగా చూడడం మానేయాలి. అది ఒక సామాజిక సమస్యగా గుర్తించి, కుటుంబాలు, పాఠశాలలు, కార్యాలయాలు, సమాజం మొత్తం స్పందించాల్సిన అవసరం ఉంది. మాట్లాడే వాతావరణం, వినే మనసు, అర్థం చేసుకునే దృక్పథం పెరగాలి.

కుటుంబాల్లో కలిసి గడిపే సమయం పెరగాలి. పిల్లలతో మాట్లాడటం, పెద్దల మాట వినడం, స్నేహితులతో కలుసుకోవడంఇవన్నీ విలువైనవిగా మారాలి. పని, సంపాదనతో పాటు అనుబంధాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మనిషిని బతికించేది డబ్బు మాత్రమే కాదు, అనుబంధాలే. మొత్తంగా ఒంటరితనం నేడు ఒక మౌన వ్యాధిగా మారుతోంది. కనిపించదు, కానీ లోపలినుంచి మనసును ఖాళీ చేస్తుంది. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే సమాజమే ఒంటరిగా మారే ప్రమాదం ఉంది. ఒంటరితనానికి మందు మాటలు, సమయం, అనుబంధాలు. మనిషిని మనిషిగా నిలబెట్టేది అదే. సమాజం ఈ సత్యాన్ని అర్థం చేసుకున్న రోజే, ఒంటరితనం అనే కొత్త వ్యాధికి నిజమైన చికిత్స మొదలవుతుంది. నిరంతర ఒంటరితనం నిద్రలేమి, రక్తపోటు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలకు దారి తీస్తోంది. అంటే ఇది కేవలం భావోద్వేగ సమస్య కాదు, ఆరోగ్య సమస్యగా కూడా మారుతోంది.

ఈ పరిస్థితికి పరిష్కారం ఎక్కడ ఉంది అన్న ప్రశ్న ఇప్పుడు అత్యంత కీలకం. ఒంటరితనాన్ని వ్యక్తిగత బలహీనతగా చూడడం మానేయాలి. అది ఒక సామాజిక సమస్యగా గుర్తించి, కుటుంబాలు, పాఠశాలలు, కార్యాలయాలు, సమాజం మొత్తం స్పందించాల్సిన అవసరం ఉంది. మాట్లాడే వాతావరణం, వినే మనసు, అర్థం చేసుకునే దృక్పథం పెరగాలి.

కుటుంబాల్లో కలిసి గడిపే సమయం పెరగాలి. పిల్లలతో మాట్లాడటం, పెద్దల మాట వినడం, స్నేహితులతో కలుసుకోవడంఇవన్నీ విలువైనవిగా మారాలి. పని, సంపాదనతో పాటు అనుబంధాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మనిషిని బతికించేది డబ్బు మాత్రమే కాదు, అనుబంధాలే.

మొత్తంగా ఒంటరితనం నేడు ఒక మౌన వ్యాధిగా మారుతోంది. కనిపించదు, కానీ లోపలినుంచి మనసును ఖాళీ చేస్తుంది. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే సమాజమే ఒంటరిగా మారే ప్రమాదం ఉంది. ఒంటరితనానికి మందు మాటలు, సమయం, అనుబంధాలు. మనిషిని మనిషిగా నిలబెట్టేది అదే. సమాజం ఈ సత్యాన్ని అర్థం చేసుకున్న రోజే, ఒంటరితనం అనే కొత్త వ్యాధికి నిజమైన చికిత్స మొదలవుతుంది.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు

**మొదటిపేజీ తరువాయి...** మొత్తం 2,996 వార్డుల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో 12,993 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 52 లక్షల మందిపైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించి అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. వీరిలో మహిళా ఓటర్లు 26 లక్షల మంది, పురుష ఓటర్లు 25 లక్షల మంది ఉన్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్ట చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,203 పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ సౌకర్యాన్ని కల్పించింది. ఈ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారానే జరగనున్న నేపథ్యంలో సుమారు 16,301 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసి ఆయా కేంద్రాలకు పంపిణీ చేశారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి, 24 గంటల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయనున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు 25,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,900 సమస్యాత్మక, 1,400 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అక్కడ సీసీటీవీ మానిటరింగ్‌తో నిఘా పెంచారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మద్యం దుకాణాలను కూడా మూసివేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిపేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు.

# ఎన్నికల ప్రచారం కానిస్టేబుల్ సస్పెన్షన్

**మొదటిపేజీ తరువాయి...** అధికారులు, ఆయన తన భార్య అభ్యర్థిత్వానికి మద్దతుగా ప్రచారం చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. దీంతో శాఖాపరమైన క్రమశిక్షణ చర్యల కింద ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయం వెలుగులోకి రాగానే రమేశ్ భార్య, చేర్యాల మున్సిపాలిటీ రెండో వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కమలాపురం గీతాంజలి నిరసనకు దిగారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన ఆమె, అక్కడే



బైఠాయించి ఆందోళన చేపట్టారు. అధికార యంత్రాంగం అన్యాయంగా వ్యవహరించిందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా గీతాంజలి మాట్లాడుతూ, తమ ప్రత్యర్థికి ఓటమి భయం పట్టుకోవడంతో అధికార బలాన్ని ఉపయోగించి తన భర్తను సస్పెండ్ చేయించారని ఆరోపించారు. తాను నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచే పలు ప్రలోభాలు చూపించి పోటీ నుంచి తప్పించేందుకు ప్రయత్నించారని, వాటిని అంగీకరించకపోవడంతో చివరకు కక్షపూరితంగా ఈ చర్యకు పాల్పడ్డారని విమర్శించారు. ఈ ఘటన చేర్యాల మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు

**జనం వాయిస్, ఖమ్మం:** సాగునీటి కొరతతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ ఖమ్మం జిల్లాలో రైతన్నలు రోడ్డెక్కారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద ఏన్కూరుపల్లిపాడు రహదారిపై రైతులు రాస్తారోకోకు దిగారు. సాగు నీరు లేకపోవడంతో మొక్కజొన్న పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, వెంటనే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ నుంచి అధికారులు సాగునీటిని విడుదల చేయకపోవడమే సమస్యకు కారణమని రైతులు ఆరోపించారు. ఈ విషయమై స్థానిక నాయకులను, అధికారులను కలిసినా స్పందన లేదని వాపోయారు. చివరకు తమ సమస్యను ప్రభుత్వానికి తెలియజేయడానికి నిరసన బాట పట్టామని తెలిపారు. రైతుల ఆందోళనతో ఏన్కూరుపల్లిపాడు రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. సాగునీటి సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని, నాగార్జున సాగర్ నుంచి తక్షణమే నీటి విడుదల చేపట్టాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. తమ పంటలు కాపాడకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# మందు బాబులకు బ్యాడ్ న్యూస్

**జనం వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్ చెప్పాల్సిందే. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ రోజు అయిన ఫిబ్రవరి 11 సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో ఉన్న వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. అలాగే ఎన్నికల ఫలితాల రోజు అయిన ఫిబ్రవరి 13న కూడా మద్యం దుకాణాలు, బార్లు పూర్తిగా మూసివేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగియనుండటంతో, అదే సమయం నుంచి ఈ ఆంక్షలు అమల్లోకి వస్తాయని వెల్లడించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరగాలన్న ఉద్దేశంతో మద్యం నియంత్రణపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించినా, షాపులు లేదా బార్లు తెరిచి ఉంచినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై కేసులు నమోదు చేయడంతో పాటు, సంబంధిత లైసెన్సులను కూడా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి పర్యవేక్షణ కొనసాగిస్తాయని తెలిపారు. అయితే ఈ మద్యం ఆంక్షలు కేవలం మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే అమలులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని, నిబంధనలు పాటించాలని అధికారులు కోరారు.

# హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

**మొదటిపేజీ తరువాయి...** ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హామీల గురించి ప్రశ్నిస్తే అభ్యంతరకరమైన, దిగజారిన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఇంతమంది ముఖ్యమంత్రులను ప్రజలు చూశారని, కానీ ఎవ్వరూ ఇలాంటి భాషను ఉపయోగించలేదని అన్నారు. భూపాలపల్లి, పరకాల ప్రాంతాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచార సభల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అసలు జిల్లాను ఆయన సృష్టించాడా? రద్దు చేయడానికి హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. జిల్లా రద్దు చేస్తే భూపాలపల్లి ప్రజలు ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిడితే ఊరుకునేది లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ హెచ్చరించారు. తనను లేదా ఇతర నాయకులను విమర్శిస్తే పరవాలేదని, కానీ కేసీఆర్‌ను, బీఆర్ఎస్ కార్యకర్తలను తిడితే మాత్రం



సహించబోమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార కాలం రెండేళ్లేనని, ఆ తర్వాత గులాబీ జెండా మళ్లీ ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంతమంది దేవుళ్లను మొక్కుకున్నా అధికారంలోకి వచ్చాక వదిలిపెట్టేది లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు పాలన పక్కనపెట్టి కుంభకోణాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పనీ చేయలేదని విమర్శించారు. సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన బావమరిది కలిసి దోచుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజలను ఆ పార్టీ నాయకులే ముంచుతారని హెచ్చరించారు. రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, రైతుబంధు పెంపు వంటి హామీల్లో ఒక్కటైనా అమలు కాలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే హామీలు అమలయ్యే పరిస్థితి వస్తుందని ఓటర్లకు పిలుపునిచ్చారు.

RNI NO:TGTEL/26/A0383
దినపత్రిక జనం వాయిస్ తెలుగు దినపత్రిక WWW.JANAMVOICE.COM

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభాల యత్నం?

**జనం వాయిస్, గజ్వేల్ సిరిసిల్ల:** మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నిల్వ ఉంచినట్లు అనుమానిస్తున్న మద్యం, నిత్యావసర సరుకులను ఎన్నికల అధికారులు భారీగా సీజ్ చేశారు. ఈ పట్టివేతలు కేసీఆర్ నియోజకవర్గం గజ్వేల్, అలాగే కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్ల లో జరగడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఓటర్లను ఆకర్షించేందుకు ముందుగానే సరుకులు నిల్వ ఉంచినట్లు అధికారులు భావిస్తున్నారు. గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రెండో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గోలి మమత నివాసంలో తనిఖీలు చేపట్టిన అధికారులు, పెద్ద మొత్తంలో మద్యం బాటిళ్లు మరియు నిత్యావసర సరుకులను గుర్తించి సీజ్ చేశారు. ఇవి ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద నిల్వ ఉంచినవిగా అధికారులు నమోదు చేశారు. ఇదే తరహాలో సిరిసిల్ల మున్సిపాలిటీ ఐదో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి దార్నం అరుణ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా, భారీగా లిక్కర్ నిల్వలు బయటపడ్డాయి. ఓటర్లకు పంపిణీ చేయాలనే ఉద్దేశంతోనే మద్యం దాచినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండు ఘటనలపై ఎన్నికల అధికారులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రలోభాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే ఎలాంటి మినహాయింపులు ఉండవని అధికారులు స్పష్టం చేశారు.

## బీజేపీ బీఆర్ఎస్ మధ్య అవగాహన ఆరోపణ

**మొదటిపేజీ తరువాయి...** వీరి రాజకీయ తీరుతోనే కరీంనగర్ జిల్లా అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంతో రూ. 100 కోట్ల డీల్ చేసుకుందంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పరస్పర ఒప్పందానికి వచ్చాయని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఈ రెండు పార్టీల అవగాహనతోనే అభ్యర్థుల ఎంపిక జరిగిందని పేర్కొన్నారు. బండి సంజయ్, గంగుల కమలాకర్ రాజకీయ చర్యల వల్ల జిల్లా పరిపాలనపై ప్రజల్లో అనుమానాలు పెరిగాయని అన్నారు. గత పదేళ్ల పాలనలో కరీంనగర్ జిల్లా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని మంత్రి విమర్శించారు. అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెట్టారని, వాస్తవంగా జిల్లాకు తగిన న్యాయం జరగలేదని చెప్పారు. అవినీతి, కుమ్మక్కు రాజకీయాలే జిల్లాను వెనక్కి నెట్టాయని ఆరోపించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. జిల్లా పరిధిలోని కొండగట్టు, వేములవాడ ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, కరీంనగర్‌కు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఎఫెక్ట్

### - విద్యార్థులకు వరుస సెలవుల అవకాశం.

జనం వాయిస్, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఈ వారంలో వరుసగా నాలుగు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ సెలవులు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా, మున్సిపల్ ఎన్నికలు జరిగే కొన్ని జిల్లాలు, పట్టణాలకే పరిమితమవుతాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఉన్న స్కూళ్లకు ఫిబ్రవరి 11న సెలవులు ప్రకటించాలని సూచించింది. దీనితో ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు పోలింగ్ రోజున అధికారికంగా హాలిడే ఇవ్వనున్నారు. ఇదిలా ఉండగా, పోలింగ్ ముగిసిన తర్వాత మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఈ కౌంటింగ్ సాధారణంగా పోలింగ్ జరిగిన ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనే నిర్వహించనున్నారు. అందువల్ల కౌంటింగ్ జరిగే స్కూళ్లకు కూడా ఆ రోజున సెలవులు ప్రకటించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం ఆయా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో తీసుకోనున్నారు. కౌంటింగ్ అనంతరం ఫిబ్రవరి 14న రెండో శనివారం, ఫిబ్రవరి 15న ఆదివారం కావడంతో ఎలాగో స్కూళ్లకు సెలవులు ఉంటాయి. దీంతో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని విద్యార్థులకు మొత్తం నాలుగు రోజుల పాటు వరుస సెలవులు దొరికే అవకాశముంది. అయితే ఎన్నికలు జరగని ప్రాంతాల్లోని విద్యార్థులకు మాత్రం సాధారణంగా రెండు రోజుల వీకెండ్ సెలవులే వర్తిస్తాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఈ అదనపు సెలవులు కేవలం మున్సిపల్ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో మాత్రమే ఉండటంతో పాటు, పూర్తిగా జిల్లా కలెక్టర్ల నిర్ణయంపై ఆధారపడి ఉంటాయి. అందుకే ఆయా జిల్లాల అధికారిక ప్రకటనలను అనుసరించాలని విద్యాశాఖ సూచిస్తోంది.

## కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి-అభివృద్ధికి సహకరించండి.

- **రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.**
- **ఈ ప్రాంతం మరో రాయలసీమ కావొద్దు.**
- **నేతన్నలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.**
- **వ్యాపారస్తులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది.**
- **బిఆర్ఎస్ ఎమ్మెల్యే పిట్ట బెదిరింపులకు భయపడేదిలేదు.**
- **జమ్మికుంట ఎన్నికల ప్రచారం లో మంత్రి శ్రీధర్ బాబు.**



**జనం వాయిస్, జమ్మికుంట:** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు అండగా ఉంటూ ముందుకు వెళ్తున్నామని ఇప్పుడు నేతన్నలకు కూడా అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలిసారి ఎమ్మెల్యే అయినప్పటి నుండి ఈ ప్రాంతంతో మంచి సంబంధాలు ఉన్నాయని,గతంలో అనేక సమస్యల మీద ఇదే గాంధీ చౌరస్తాలో ధర్నాలు నిర్వహించామని,అందులో కొన్ని ఇప్పుడు సంక్షేమ పథకాలుగా పురుడు పోసుకొని ప్రజలకు అందిస్తున్నామని, పదేళ్ల పాటు అరాచక దోపిడీ పాలనను బీఆర్ఎస్ నాయకులు కొనసాగించారని,దానికి విరుద్ధంగా సంక్షేమ పాలనను రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. హుజురాబాద్ ప్రాంతం మరో రాయలసీమ కావొద్దని,సెంటిమెంట్ తో మరోసారి మోసపోవద్దని ప్రజలను కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి టీవీలు, ఫోన్ లో తప్ప ప్రజలకు అందుబాటులో ఉండదని అతని వల్ల ఏం ఉపయోగంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రణవ్ నాయకత్వంలో ఈ ప్రాంతానికి అధిక నిధులు కేటాయిస్తామని,ఆ బాధ్యత తాను తీసుకుంటానని, హుజురాబాద్ లో బెదిరింపు రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.వ్యాపారస్తులకు,నేతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, ఆరుకాల వీరేశలింగం,సాయిని రవి,సారంగపాణి,పొనగంటి మల్లయ్య,పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాల్లు,30 వార్డులనుండి పోటీ చేసే అభ్యర్థులు,సీనియర్ నాయకులు,మైనారిటీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**జనం వాయిస్, హైదరాబాద్:** ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేసిన సభల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో సీఎం ఇలా వ్యవహరించడం తీవ్ర ఉల్లంఘనగా బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ నేతలు మన్నె గోవర్ధన్ రెడ్డి, బొమ్మెర రామమూర్తి, డా. కురువ విజయ్ కుమార్, కార్తీక్ రాయల, ఫయాజ్ కలిసి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. ప్రభుత్వ కార్యక్రమాల పేరుతో నిర్వహించిన సభలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార వేదికలుగా మార్చారని, ఇది ప్రజాధన దుర్వినియోగానికి సమానమని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ వేదికలపై పార్టీ ప్రచారం చేయడం ద్వారా ఎన్నికల సమాన అవకాశాల సూత్రాన్ని సీఎం ఉల్లంఘించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ చర్యలపై తక్షణమే విచారణ చేపట్టి, ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇటువంటి వ్యవహారాలు ప్రజాస్వామ్యానికి హానికరమని పేర్కొంటూ, ఎన్నికల నియమావళి కఠినంగా అమలు కావాలని కోరారు.

## నిజామాబాద్ లో కాంగ్రెస్ మేయర్ అవసరం: మహేష్ కుమార్ గౌడ్

- **బీజేపీ ఎంపీ అరవింద్‌పై తీవ్ర విమర్శలు.**
- **అభివృద్ధిసంక్షేమమే ప్రజల ఆకాంక్ష.**
- **కాంగ్రెస్‌తోనే నిజామాబాద్ పురోగతి.**



**జనం వాయిస్, నిజామాబాద్:** మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా నిజామాబాద్ పట్టణంలోని కంటేశ్వర్‌లో నిర్వహించిన ప్రచార సభలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ పోరులో మేయర్ పదవి కాంగ్రెస్ గెలవడం ఎందుకు అవసరమో ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కోరుకునే అసలైన అంశాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అరవింద్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని, ఆయన ఆస్తులపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. ఆస్తులపై చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పనితీరుపై కూడా మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో ఉన్న ఉద్యోగాలే పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దేశంలో సంపద పెరిగింది అంటే అది కేవలం అంబానీ, అదానీ లాంటి కొద్దిమందికేనని ఆరోపించారు. దేవుడి పేరును రాజకీయాలకు వాడుకోవడం సరికాదని, బీజేపీ ఈ విధానాన్ని విడిచిపెట్టాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గత పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారని విమర్శించారు. సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక కార్యక్రమమని పేర్కొన్నారు. కాంగ్రెస్ మేయర్ గెలిస్తే నిజామాబాద్ అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే నిజామాబాద్ అభివృద్ధికి మరో రూ.1000 కోట్లు ఇస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రెండో దశలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరుగుతుందని సీఎం హామీ ఇచ్చారని పేర్కొంటూ, హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ మేయర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడాలి

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం

- ఆర్థిక ఇబ్బందుల మధ్య కూడా అభివృద్ధి కొనసాగింపు.
- పనుల అమలులో అలసత్వం వద్దు క్షేత్రస్థాయి లోపాలపై హెచ్చరిక.
- పారదర్శకతే ప్రభుత్వ విధానం.

**జనం వాయిస్, అమరావతి:**



రాష్ట్ర ఖజానా నుంచి ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు వెళ్తోందని చెప్పారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం మార్గదర్శకాలుగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన మంత్రులు, శాఖల కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, నాలుగు గోడల మధ్య తీసుకునే నిర్ణయాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థవంతంగా చేరాలంటే అందరూ సమష్టిగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఖజానా నుంచి వెచ్చించే ప్రతి రూపాయి విలువైనదని స్పష్టం చేశారు. పెట్టే ఖర్చుకు తగిన ప్రయోజనం ప్రజలకు అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున పనులు ప్రారంభించినట్లు ఉప ముఖ్యమంత్రి వివరించారు. మొదటి విడత పల్లె పండుగ కార్యక్రమం కింద రూ. 2,500 కోట్లు, పల్లె పండుగ 2.0 కింద రూ. 5,700 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సౌకర్యాలు మెరుగుపరచేందుకు 'అడవి తల్లి బాట' పథకం కింద రూ. 1,005 కోట్లు వెచ్చించామని చెప్పారు. అలాగే సాస్కి నిధుల ద్వారా రూ. 2,123 కోట్లతో నియోజకవర్గాల ప్రాధాన్యత మేరకు పనులు జరుగుతున్నాయని, మొత్తం రూ. 11,328 కోట్ల పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. జల్ జీవన్ మిషన్ కింద రూ. 28 వేల కోట్ల పనులకు అనుమతులు లభిస్తే, ఇప్పటికే రూ. 10 వేల కోట్ల పనులు ప్రారంభించామని తెలిపారు. అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులతో ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలు, పనుల పూర్తి విషయంలో క్షేత్రస్థాయిలో ఇంకా కొన్ని లోపాలు కనిపిస్తున్నాయని, కొన్ని ఫిర్యాదులు కూడా అందుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందికి సరైన దిశానిర్దేశం చేయాలని, ప్రభుత్వం అప్పగించిన పనులను నిబద్ధతతో, నిజాయతీగా పూర్తి చేయాలని సూచించారు. పారదర్శకతే ప్రభుత్వ విధానమని, ఈ విధానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# తిరుమల భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్

- లడ్డూ కౌంటర్ల వద్ద యూపీఐ చెల్లింపులు.
- ప్రయోగాత్మకంగా అమలు.. త్వరలో అన్ని కౌంటర్లకు విస్తరణ.

**జనం వాయిస్, తిరుమల:**


తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం భక్తులు లడ్డూలు పొందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం చూపే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. లడ్డూ విక్రయ కేంద్రాల్లో భక్తులు సులభంగా చెల్లింపులు చేయడానికి ప్రతి కౌంటర్ వద్ద యూపీఐ పేమెంట్ సదుపాయం కల్పించాలని టీటీడీ యోచిస్తోంది. ప్రతి ఏటా తిరుమల లో లడ్డూల విక్రయం భారీగా జరుగుతోంది. ప్రస్తుతం లడ్డూ కౌంటర్ల వద్ద నగదు చెల్లింపుల ద్వారానే విక్రయం కొనసాగుతోంది. గతేడాది టీటీడీ కియోస్క్ యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చినా, కౌంటర్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉండటం, సాంకేతిక సమస్యలు తలెత్తడం వంటి కారణాలతో అవి ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి. దీనివల్ల భక్తులు చిల్లర డబ్బులు తీసుకురావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేటి రోజుల్లో ఎక్కువగా యూపీఐ పేమెంట్లకే ప్రాధాన్యం ఉండటంతో, నగదు చేతిలో లేకపోవడం భక్తులకు సమస్యగా మారింది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని లడ్డూ విక్రయ కేంద్రాల్లో క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసి యూపీఐ చెల్లింపులకు అవకాశం కల్పించాలని టీటీడీ భావిస్తోంది. దీంతో భక్తులు ఫోన్ ద్వారానే సులభంగా లడ్డూల ధర చెల్లించగలుగుతారు. ఈ విధానాన్ని తొలుత ప్రయోగాత్మకంగా కొన్ని లడ్డూ కౌంటర్లలో అమలు చేయాలని, అందుకు వచ్చిన స్పందన, ఫలితాలను బట్టి అన్ని కౌంటర్లకు విస్తరించాలని టీటీడీ అధికారులు భావిస్తున్నారు. యూపీఐ చెల్లింపుల సదుపాయం అమల్లోకి వస్తే లడ్డూ విక్రయాల్లో పారదర్శకత పెరగడంతో పాటు భక్తులకు మరింత సౌకర్యంగా మారనుందని టీటీడీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.





# కీలక భేటీల కోసం హస్తినకు సీఎం చంద్రబాబు

- కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు.
- పోలవరం, అమరావతి నిధులే ప్రధాన అజెండా.



**జనం వాయిస్, విజయవాడ:**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి హస్తిన పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ సాయంత్రం 7.20 గంటలకు విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయల్దేరనున్న ఆయన, రాత్రి 9.35 గంటలకు ఢిల్లీకి చేరుకుంటారు. అనంతరం రాత్రి 1-జన్‌పథ్ నివాసంలో బస చేయనున్నారు. రేపు ఉదయం నుంచి కీలక కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు జరపనున్నారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు ఇతర ముఖ్య కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టుకు పెండింగ్‌లో ఉన్న బకాయిల విడుదల, పునరావాస ప్యాకేజీలు, కొత్త ప్రాజెక్టులకు అనుమతులపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో చర్చించనున్నారు. అలాగే కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరనున్నట్లు సమాచారం. రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి బ్యాంకు రుణాల ప్రక్రియ, కేంద్రం నుంచి రావాల్సిన వివిధ గ్రాంట్ల అంశాలపై కూడా విస్తృతంగా చర్చించనున్నారు. ఇదిలా ఉండగా, ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఏపీ పర్యటనకు రానున్న నేపథ్యంలో, సాంకేతికతతో పాటు ఇతర వ్యూహాత్మక అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సమావేశాలు ముగిశాక రేపు సాయంత్రం 5 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరి, రాత్రి 8 గంటలకు విజయవాడ చేరుకోనున్నట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

# అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం

**జనం వాయిస్, అన్నమయ్య:**

ఏపీలోని అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ మరోసారి తీవ్ర కలకలం సృష్టిస్తోంది. సదుం మండలంలోని మూడు గ్రామాల్లో వేలాది కోళ్లు అంతుచిక్కని రీతిలో మరణించడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 24 వేలకు పైగా కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ పరిణామంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై నివారణ చర్యలు ముమ్మరం చేసింది. సదుం మండలంలోని పుట్టవాండ్లపల్లె, కంభంవారిపల్లె, అమ్మగారిపల్లె గ్రామాల్లోని కోళ్ల ఫారాల్లో గత కొన్ని రోజులుగా భారీ సంఖ్యలో కోళ్లు మృతి చెందుతున్నాయి. పరిస్థితిని గమనించిన పశుసంవర్ధక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. మృతిచెందిన కోళ్ల నుంచి నమూనాలను సేకరించి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న హై సెక్యూరిటీ యానిమల్ డిసీజ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పంపించారు. పరీక్షల్లో బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అమ్మగారిపల్లె, పుట్టవాండ్లపల్లె గ్రామాల్లో కోళ్ల మృతికి బర్డ్ ఫ్లూనే కారణమని స్పష్టమైందని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్ పిళ్లై తెలిపారు. కంభంవారిపల్లెకు సంబంధించిన నివేదిక ఇంకా రావాల్సి ఉందని వెల్లడించారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తిని అరికట్టేందుకు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. తమ ప్రాంతాల్లో కోళ్లు లేదా ఇతర పక్షులు అసాధారణంగా మరణిస్తే వెంటనే 70139 14401 లేదా 93982 62752 నంబర్లకు సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలను కోరారు. కోడి మాంసం విషయంలో ప్రజలు అనవసరంగా భయపడాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. బర్డ్ ఫ్లూ వైరస్ కోళ్ల నుంచి మనుషులకు సోకే అవకాశాలు చాలా అరుదని స్పష్టం చేశారు. అయితే మాంసాన్ని 100 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రత వద్ద బాగా ఉడికించి తినడం సురక్షితమని తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు కనీసం 10 రోజుల పాటు కోడిమాంసం, గుడ్లకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు.




# టీటీడీ ఈవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ముద్దాడ రవిచంద్ర

- సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవో.
- తిరుమల శ్రీవారి ప్రసాదం అందజేత.

**జనం వాయిస్, అమరావతి:**



టీటీడీ ఈవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పరస్పర అంశాలపై సంక్షిప్తంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ముద్దాడ రవిచంద్ర, ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. శ్రీవారి సేవా కార్యక్రమాలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిపాలనా అంశాలపై సీఎంకు వివరించినట్లు తెలిసింది. టీటీడీ పరిపాలన మరింత పారదర్శకంగా, భక్తులకు అనుకూలంగా సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా స్పష్టం చేసినట్లు సమాచారం. భక్తుల సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందుకు సాగాలని ఆయన సూచించారు.

# పని ఒత్తిడితో సచివాలయ ఉద్యోగి ఆత్మహత్య?

- చికిత్స పొందుతూ మృతి చెందిన ఏఎన్ఎం దాసి సబిత.

**జనం వాయిస్, కృష్ణా జిల్లా:**




కృష్ణా జిల్లా మోపిదేవి సచివాలయం1లో ఏఎన్ఎంగా పనిచేస్తున్న దాసి సబిత పని ఒత్తిడితో ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతూ మృతి చెందారు. రెండు రోజుల క్రితం ఆమె ఉరి వేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సబితను వెంటనే కుటుంబ సభ్యులు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించినప్పటికీ, నేడు ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సబిత ఆత్మహత్యకు పని ఒత్తిడే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. ఉద్యోగులపై పని భారం, మానసిక ఒత్తిడి అంశాలపై సమగ్రంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు.

# గ్రూప్2లో విజయం సాధించిన అనూషకు అభినందనలు

- ప్రజలకు సేవలే ఉద్యోగానికి న్యాయం మంత్రి కొల్లు రవీంద్ర

**జనం వాయిస్, మచిలీపట్నం:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్2 ఫలితాల్లో ఉద్యోగం సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా దొంగపిండి గ్రామానికి చెందిన అనూష కుటుంబ సభ్యులను మచిలీపట్నంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా అనూషను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, కష్టపడి ఉద్యోగం సాధించిన అనూష ప్రజలకుప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించినప్పుడే ప్రభుత్వ ఉద్యోగానికి నిజమైన న్యాయం చేసినట్లవుతుందని అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా నిబద్ధతతో, నిజాయితీగా పనిచేయాలని అనూషకు మంత్రి సూచించారు. ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.



# ముగిసిన అసెంబ్లీ స్థాయి సీఎం కప్ క్రీడలు.

***– సీఎం కప్ లో సత్తా చాటిన జమ్మికుంట విద్యార్థులు.***
***– విద్యార్థుల ను అభినందించిన ఎంఈఓ హేమలత.***

**జనం వాయిస్,జమ్మికుంట:**




హుజురాబాద్ నియోజకవర్గంలోని చెల్పూర్ లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి . సీఎం కప్ క్రీడా పోటీల్లో జమ్మికుంట మండలశీ నుండి అన్ని పాఠశాలల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. వివిధ పాఠశాలల మధ్య హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో, ఖో ఖో గర్ల్స్ విభాగంలో మొదటి స్థానం జమ్మికుంట అర్బన్, రెండో స్థానంలో జమ్మికుంట రూరల్ , ఖో ఖో బాయ్స్ జమ్మికుంట అర్బన్ రెండో స్థానంలో నిలిచారు.కబడ్డీ గర్ల్స్ జమ్మికుంట అర్బన్ రెండో స్థానంలో నిలిచారు. అథ్లెటిక్స్ లో జమ్మికుంట విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ హేమలత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత, పిడి శ్రీనివాస్, రేణుక, ప్రేమలత, ఉమ, మంగ, అప్ప, కృష్ణవేణి, భగత్, పాల్గొన్నారు.

# హుజరాబాద్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేస్తాం.

- ♦ అభివృద్ధి చేసి చూపిస్తాం.పట్టణ రూపురేఖలు మారుస్తాం.
- ♦ కేంద్ర ప్రభుత్వ నిధులతో మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం.
- ♦ స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో బిజెపి నేతలు గంగాడి కృష్ణారెడ్డి, రాణి రుద్రమ.

**జనం వాయిస్,హుజురాబాద్:**

హుజురాబాద్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రాణి రుద్రమ ధీమా వ్యక్తం చేశారు. హుజురాబాద్ లో సోమవారం రోజునబిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాల్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని, పట్టణ రూపురేఖలు మారుస్తామన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలనన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందేమీలేదన్నారు. హుజురాబాద్ అభివృద్ధి వెనుకబాటుకు ఆ రెండు పార్టీలే ప్రధాన కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన హుజురాబాద్ అభివృద్ధి కోసం ఒక్క పైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు.మున్సిపాలిటీలు పట్టణాల ముఖ చిత్రాన్ని మార్చడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం నేటి వరకు ఎంతో కృషి చేసిందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ హుజురాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో , కేంద్ర ప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత బిజెపి తీసుకుంటుందని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బి, ఆర్ ఎస్ , కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని , ప్రజలంతా నేడు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. హుజురాబాద్ పట్టణ ప్రజల దీవెనలతో మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కార్మికులు ఫిబ్రవరి 12 సమ్మె నోటీస్



**జనం వాయిస్, హుజూరాబాద్:**

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 2026 ఫిబ్రవరి 12న జాతీయ కార్మిక సంఘాల సమ్మె పిలుపులో వైద్య ఆరోగ్య శాఖలోని ఉద్యోగులు పాల్గొంటామని తెలిపారు. ఈరోజు హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ నారాయణ రెడ్డికి సమ్మె నోటీస్ ఇచ్చారు.సి ఐ టి యు హుజురాబాద్ మండల కన్వీనర్ కదిరే రమేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు, ప్రజలకు వ్యతిరేకంగా అనేక చట్టాలను ఇటీవల కాలంలో తీసుకొచ్చింది. ముఖ్యంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా తీసుకొచ్చింది. వీటిని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని, పాత గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని ఇతర అనేక డిమాండ్ల పరిష్కారం కోసం జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు 2026 ఫిబ్రవరి 12న ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో పాల్గొనాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.పారిశ్రామిక వివాదాల చట్టం- 1947, సెక్షన్-22, సబ్ సెక్షన్ (1)లోని నిబంధనలకు అనుగుణంగా, 2026 ఫిబ్రవరి 12న ఒక్కరోజు సమ్మెకు వెళ్ళేందుకు సమ్మె నోటీస్ ఇవ్వటం జరిగింది.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలి.వైద్య విధాన పరిషత్ అటానమస్ హెదీదాను రద్దు చేయాలి. డైరెక్టర్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ పేరిట నూణ హోదా ఇవ్వాలి.రాష్ట్రవ్యాప్తంగా జనరల్ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు, వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీఓ నెం. 60 ప్రకారం రూ. 15,600/-లు అమలు చేయాలి. పిఎఫ్, ఈఎస్ఐలో యజమాని వాటా ప్రభుత్వమే చెల్లించాలి. కనీస వేతనం రూ.26,000/-లు నిర్ణయించాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలోని అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యూనియన్ నాయకులుస్వరూప,సుమలత,అనసూర్య,కవిత, స్వప్న,శ్రవణ్ కుమార్,మహేష్ మధుకర్,తులసి,కవిత తదితర పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 11న వేతనంతో కూడిన సెలవు మంజూరు.

**- జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష.**
**- దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులు ం తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.**

**జనం వాయిస్, పెద్దపల్లి:**

ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వాణిజ్య, దుకాణం, వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దుకాణ, వాణిజ్యసంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు ఫిబ్రవరి 11 బుధవారం రోజున మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనం తో కూడిన సెలవు మంజూరు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ జరిగే సమయంలో షిఫ్ట్ లో ఉన్న ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు సిబ్బందికి కూడా తప్పనిసరిగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 చట్ట ప్రకారము యజమానులు తప్పనిసరిగా మూసివేసి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి.

## – జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష.



**జనం వాయిస్, పెద్దపల్లి:**

ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11 సాయంత్రం 5 గంటలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగుస్తుందని, ఫిబ్రవరి 9 సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సైలెన్స్ పీరియడ్ అమలు అవుతుందన్నారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలు లేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నలమాసు ప్రభాకర్**

**జనం వాయిస్, మంథని:**

మంథని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటన కోరారు. మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంథని అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు నాయకత్వాన్ని బలపరచాలని ఆయన సూచించారు. మంథని పట్టణం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంగం నాయకులు కుల బాంధవులు ఉన్నారు.



# కూరలలో వాడుతున్న ఆయిల్... రుచికంటే ఆరోగ్యం ముఖ్యమే





**జనం వాయిస్, ఆరోగ్యం:**

రోజువారీ వంటల్లో ఆయిల్ పాత్ర మన రోజువారీ భోజనంలో కూరలు, పప్పులు, వేపుళ్లు అన్నింటిలోనూ ఆయిల్ కీలక పాత్ర పోషిస్తోంది. ఆయిల్ వంటకు రుచి, వాసన ఇచ్చే పదార్థం మాత్రమే కాదు; శరీరానికి అవసరమైన కొవ్వులను అందించే ప్రధాన ఆహార భాగమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే ఏ ఆయిల్ వాడుతున్నాం, ఎంత మోతాదులో వాడుతున్నాం అన్నదే ఆరోగ్యాన్ని నిర్ణయించే అంశంగా మారుతోందని వారు స్పష్టం చేస్తున్నారు. కేవలం రుచి కోసం అధికంగా ఆయిల్ వాడటం భవిష్యత్తులో అనేక సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు.

అధిక ఆయిల్ వినియోగంతో వచ్చే ముప్పులు కూరల్లో అధికంగా ఆయిల్ వాడటం వల్ల శరీరంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల స్థూలకాయం, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, ఫ్యాటి లివర్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా రోజూ వేయించిన కూరలు, మళ్లీ మళ్లీ వేడి చేసిన ఆయిల్ వాడకం ఆరోగ్యానికి మరింత హానికరమని చెబుతున్నారు. బయట హోటళ్లలో, ఫాస్ట్ ఫుడ్‌లలో ఉపయోగించే ఆయిల్‌పై మరింత జాగ్రత్త అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

**- ఏ ఆయిల్ మంచిది? మారుస్తూ వాడాలా?**

వంటల్లో ఒకే రకమైన ఆయిల్‌ను రోజూ వాడటం కన్నా, అవసరాన్ని బట్టి ఆయిల్‌లను మారుస్తూ వాడటం మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వేరుశనగ నూనె, నువ్వుల నూనె, పొద్దుతిరుగుడు నూనె, రైస్ బ్రాన్ ఆయిల్ వంటి వాటిని పరిమితంగా వాడితే శరీరానికి అవసరమైన మంచి కొవ్వులు అందుతాయని సూచిస్తున్నారు. ఒక్కో ఆయిల్‌లో ఒక్కో రకమైన ఫ్యాటీ ఆసిడ్లు ఉండటంతో, ఆయిల్ మారుస్తూ వాడటం ఆరోగ్యానికి అనుకూలమని వారు అభిప్రాయపడుతున్నారు. ఎంత మోతాదు సరిపోతుంది? జాగ్రత్తలు ఏమిటి? రోజుకు ఒక వ్యక్తికి సగటున 3 నుంచి 4 టీ స్పూన్ల వరకు ఆయిల్ సరిపోతుందని వైద్యులు సూచిస్తున్నారు. కూరల్లో ఆయిల్ పోసేటప్పుడు కొలిచే అలవాటు చేసుకోవడం మంచిదని చెబుతున్నారు. తక్కువ ఆయిల్‌తో వండే పద్ధతులు అలవాటు చేసుకోవడం, ఆవిరి పద్ధతిలో కూరలు చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూచిస్తున్నారు. మళ్లీ మళ్లీ వేడి చేసిన ఆయిల్ వాడకూడదని, కాలిన ఆయిల్‌ను తప్పనిసరిగా పారేయాలని హెచ్చరిస్తున్నారు. కూరలో వాడే ఆయిల్ పరిమితంగా, సరైన రకంగా ఉంటే అదే ఆయిల్ మన ఆరోగ్యానికి మిత్రంగా మారుతుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పచ్చి చింతకాయలు.

## పులుపుతో పాటు ఆరోగ్యానికి మేలు



**జనం వాయిస్, ఆరోగ్యం:**

కాలానుగుణంగా లభించే సహజ వంట పదార్థం వేసవి మొదలుకానున్న రోజుల్లో మార్కెట్లలో కనిపించే పచ్చి చింతకాయలు తెలుగు వంటల్లో ప్రత్యేకమైన రుచిని ఇస్తాయి. పులుపుచప్పదనం కలిసిన ఈ కాయలు పచ్చడి, కూరలు, చట్నీలలో విస్తృతంగా ఉపయోగిస్తారని నిపుణులు చెబుతున్నారు. కాలానుగుణంగా లభించే ఈ ఆహారం శరీరానికి తగిన మార్పులను అందించడంలో సహాయపడుతుందని వారు పేర్కొంటున్నారు. జీర్ణక్రియకు సహాయం, ఆకలి పెంపు పచ్చి చింతకాయల్లో సహజ ఆమ్ల గుణాలు ఉండటంతో జీర్ణక్రియను ఉత్తేజపరుస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అజీర్ణం, ఆకలి మందగించడం వంటి సమస్యలున్నవారికి పరిమితంగా పచ్చి చింతకాయలు మేలు చేస్తాయని సూచిస్తున్నారు. పులుపు రుచి వల్ల జీర్ణరసాల ఉత్పత్తి పెరిగి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుందని నిపుణుల అభిప్రాయం.

**- పోషకాలు, రోగనిరోధక శక్తి.**

పచ్చి చింతకాయల్లో విటమిన్‌సి,



యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరాన్ని వేడి నుంచి కాపాడటంలో, అలసట తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొంటున్నారు. వేసవి దిశగా అడుగులు వేస్తున్న సమయంలో శరీరాన్ని తాజాగ ఉంచే ఆహారంగా పచ్చి చింతకాయలు ఉపయోగపడతాయని చెబుతున్నారు. పరిమితి పాటించాల్సిందే పచ్చి చింతకాయలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, అతిగా తీసుకుంటే ఎసిడిటీ, కడుపులో మంట వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఎసిడిటీ సమస్య ఉన్నవారు జాగ్రత్తగా, తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. శుభ్రంగా కడిగి, సరైన విధంగా వండుకుని లేదా పచ్చడిగా చేసుకుని తీసుకుంటే పచ్చి చింతకాయలు రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా అందిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

దైనిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక RNI NO:TGTEL/26/A0383 WWW.JANAMVOICE.COM

# ఇటలీపై స్కాట్లాండ్ ఘన విజయం. జార్జ్ మున్సే సూపర్ ఇన్నింగ్స్



**జనం వాయిస్, స్పోర్ట్స్:**

టీ20 ప్రపంచ కప్2026లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ జట్టు ఇటలీపై 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం 208 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇటలీ జట్టు 16.4 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటై పరాజయం పాలైంది. ఇటలీ బ్యాటర్లలో బెన్ మానెంటి 52 పరుగులతో అర్ధశతకం సాధించి జట్టుకు కొంత పోరాటాన్ని అందించాడు. హెన్రీ మానెంటి 37, స్మట్స్ 22 పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లు స్కాట్లాండ్ బౌలర్ల ధాటికి తట్టుకోలేక త్వరగా పెవిలియన్ చేరారు. స్కాట్లాండ్ బౌలింగ్‌లో మైకేల్ లీస్క్ నాలుగు వికెట్లతో మెరిశాడు. మార్క్ వాట్ రెండు వికెట్లు తీయగా, బ్రాడ్ క్యూరీ, బ్రాడ్ వీల్, డేవిడ్సన్ తలో వికెట్ తీసి ఇటలీ పతనాన్ని వేగవంతం చేశారు. అంతకుముందు స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ జార్జ్ మున్సే అద్భుతంగా బ్యాటింగ్ చేసి 84 పరుగులతో జట్టుకు భారీ స్కోరు అందించాడు. మరో ఓపెనర్ మైకేల్ జోన్స్ 37 పరుగులు చేసి మున్సేతో కలిసి తొలి వికెట్‌కు 126 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ పునాదిపై స్కాట్లాండ్ ఇన్నింగ్స్ దూసుకెళ్లింది. మధ్య ఓవర్లలో బ్రాండన్ మెక్‌మిలన్ 41 నాటౌట్‌గా నిలిచి పరుగుల వేగాన్ని పెంచాడు. రిచీ బెరింగ్టన్ 15 పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో మైకేల్ లీస్క్ వరుసగా 4, 2, 4, 6, 6 బాదుతూ అభిమానులను అలరించాడు. దీంతో స్కాట్లాండ్ స్కోరు 200 దాటింది. ఇటలీ బౌలర్లలో అలీ హసన్, గ్రాంట్ స్టీవర్ట్, థామస్ డ్రాకా, స్మట్స్ తలో వికెట్ తీశారు. ఈ విజయంతో స్కాట్లాండ్ పాయింట్ల పట్టికలో కీలక ఆధిక్యం సాధించింది. ఇటలీపై సంపూర్ణ ఆధిపత్యంతో సాధించిన ఈ గెలుపు స్కాట్లాండ్ జట్టుకు టోర్నీలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది.

# మొదటి స్థానంలో ఫుట్‌బాల్.రెండో స్థానంలో క్రికెట్

**జనం వాయిస్, స్పోర్ట్స్:**

ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ ఏదన్న చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. అమెరికాలో ప్రతి ఏటా జరిగే సూపర్ బౌల్ సమీపించగానే 'ప్రపంచంలోనే అతిపెద్ద స్పోర్ట్స్ ఈవెంట్ ఇదే' అన్న వాదనలు సోషల్ మీడియాలో ఊపందుకుంటున్నాయి. అయితే గ్లోబల్ స్థాయిలో చూస్తే ఫుట్‌బాల్ (సాకర్) తిరుగులేని రాజుగా నిలుస్తుండగా, డిజిటల్ వీక్షణలో క్రికెట్ వేగంగా దూసుకొస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకాదరణ పరంగా ఫుట్‌బాల్ మొదటి స్థానంలో నిలవగా, క్రికెట్ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రపంచంలో అత్యధికంగా వీక్షించబడిన స్పోర్ట్స్ ఫైనల్స్ జాబితాలో ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ అగ్రస్థానంలో ఉంది. 2022లో ఖతార్ వేదికగా అర్జెంటీనాఫ్రాన్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను ప్రపంచవ్యాప్తంగా సుమారు 150 కోట్ల మంది వీక్షించినట్లు ఫిఫా అధికారికంగా వెల్లడించింది. యూరప్, దక్షిణ అమెరికా, ఆసియా, ఆఫ్రికా ఖండాలన్నింటిలోనూ ఒకేసారి ఇంత భారీ సంఖ్యలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈవెంట్ ఇదే కావడం విశేషం. ఫుట్‌బాల్ తర్వాత అత్యధిక వీక్షకులను సంపాదించుకున్న క్రీడగా క్రికెట్ నిలుస్తోంది. 2023లో భారత్ఆస్ట్రేలియా మధ్య జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌ను ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మంది వీక్షించినట్లు ఐసీసీతో పాటు అధికారిక ప్రసార భాగస్వాములు అంచనా వేశారు. ముఖ్యంగా దక్షిణాసియా దేశాల్లోని భారీ జనాభా ఈ సంఖ్యను గణనీయంగా పెంచింది. బార్క్ గణాంకాల ప్రకారం కేవలం భారత్‌లోనే డిస్నీ స్టార్ నెట్‌వర్క్‌పై ఈ మ్యాచ్‌కు 422 బిలియన్ల వీక్షణ నిమిషాలు నమోదయ్యాయి. అమెరికాలో సూపర్ బౌల్‌కు ఉన్న క్రేజ్ ఎంతో భారీగానే ఉన్నప్పటికీ, ప్రపంచవ్యాప్త ప్రేక్షకాదరణ పరంగా చూస్తే అది ఫిఫా ప్రపంచకప్, క్రికెట్ ప్రపంచకప్‌ల స్థాయికి చేరలేకపోతున్నదన్న అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమవుతోంది. డిజిటల్ స్ట్రీమింగ్ విస్తరిస్తుండటంతో భవిష్యత్తులో క్రికెట్ వీక్షణ మరింత పెరిగే అవకాశాలున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.




# వరల్డ్‌కప్ ఆతిథ్య హక్కులు, 2031 వరకూ హైబ్రిడ్ మోడల్..

## - పాకిస్థాన్ గొంతెమ్మ కోర్కెల చిట్టా తెలుసా..!



**జనం వాయిస్, స్పోర్ట్స్:**

పదో సీజన్ పురుషుల టీ20 ప్రపంచకప్ మొదలై మూడు రోజులవుతున్న వేళ, అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌పై మాత్రం ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఇండియాతో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించడంతో, పరిస్థితిని సద్దుమణిచేందుకు ఐసీసీ రంగంలోకి దిగింది. పీసీబీతో పాటు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా కలిసి వ్యవహరిస్తుండటంతో, ఇదే అనువైన సమయమని భావించిన పాకిస్థాన్ బోర్డు ఐసీసీ ముందు గొంతెమ్మ కోర్కెల జాబితాను పెట్టినట్టు సమాచారం. ప్రపంచ క్రికెట్‌లో ఆర్థికంగా, రాజకీయంగా బలమైన బీసీసీఐని నేరుగా ఎదుర్కొనే స్థాయిలో లేని పీసీబీ, వ్యూహాత్మకంగా హైబ్రిడ్ మోడల్‌కు గతంలో అంగీకరించినప్పటికీ, ఇప్పుడు వరల్డ్‌కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని ప్రకటించి ఒప్పంద స్ఫూర్తికే విరుద్ధంగా వ్యవహరిస్తోంది. బంగ్లాదేశ్ బోర్డును పావుగా ఉపయోగించుకుంటున్న పీసీబీ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ, ఐసీసీ ముందు ఆచరణకు సాధ్యంకాని డిమాండ్లను పెట్టినట్లు అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో చర్చ సాగుతోంది. వరల్డ్‌కప్ ప్రారంభానికి రెండు రోజుల ముందు ఫిబ్రవరి 5న పాక్ బోర్డు చేసిన బాయ్‌కాట్ ప్రకటనతో టోర్నమెంట్‌పైనే నల్లమబ్బులు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో అనిశ్చితికి తెరదించేందుకు ఐసీసీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఖవాజా లాహోర్‌కు వెళ్లి పీసీబీ అధికారులతో చర్చలు జరిపారు. ఈ భేటీలో పాక్ బోర్డు మూడు ప్రధాన షరతులు పెట్టినట్టు సమాచారం. ఐసీసీ నుంచి తమకు వచ్చే ఆదాయాన్ని గణనీయంగా పెంచాలని, భారత్‌పాక్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లను పునరుద్ధరించాలని, ఇరుజట్ల మ్యాచ్‌ల సమయంలో ఆటగాళ్లు సంప్రదాయంగా కరచాలనం చేసుకోవాలనే నిబంధనను తిరిగి అమలు చేయాలని కోరినట్టు తెలిసింది. ఇవే కాకుండా మరికొన్ని కీలక ప్రతిపాదనలను కూడా పీసీబీ, బంగ్లాదేశ్ బోర్డు కలిసి ముందుంచినట్టు వార్తలు వస్తున్నాయి. 2031 వన్డే ప్రపంచకప్‌కు భారత్, బంగ్లాదేశ్ ఆతిథ్యమిస్తున్న నేపథ్యంలో తమ మ్యాచ్‌లను తటస్థ వేదికపై నిర్వహించాలని పాక్ కోరుతోంది. ప్రస్తుతం 2027 వరకే అమల్లో ఉన్న హైబ్రిడ్ మోడల్‌ను 2031 వరకూ పొడిగించాలని, బంగ్లాదేశ్‌కు అదనంగా నష్టపరిహారం చెల్లించాలని, వరల్డ్‌కప్‌లో మ్యాచ్ ఆడకపోయినా బంగ్లాదేశ్‌కు పూర్తి ఫీజు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిసింది. అలాగే భవిష్యత్తులో పాక్, బంగ్లాదేశ్‌లకు ఐసీసీ వరల్డ్‌కప్‌ల ఆతిథ్య హక్కులు కట్టబెట్టాలని, భారత్‌పాక్‌బంగ్లాదేశ్ మధ్య ముక్కోణపు సిరీస్ నిర్వహించాలని కూడా కోరినట్టు ప్రచారం సాగుతోంది. ఈ డిమాండ్లన్నింటినీ అంగీకరించడం ఐసీసీకి, ముఖ్యంగా బీసీసీఐకి అసాధ్యమేనని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఐసీసీ చీఫ్ జై షా ఈ ప్రతిపాదనలకు తలూపే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో పాక్ బోర్డు తన బాయ్‌కాట్ నిర్ణయానికే కట్టుబడి ఉంటుందా? లేక ఐసీసీ నుంచి వచ్చే ఆంక్షల భయంతో యూటర్న్ తీసుకుంటుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది. భారత్‌పాక్ మధ్య రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం క్రికెట్‌పై పడటం కొత్త విషయం కాదు. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా భారత్ పాక్‌లో ఆడేందుకు నిరాకరించడంతో ఐసీసీ హైబ్రిడ్ మోడల్‌కు తెరతీసింది. అప్పటి నుంచి ఇరుదేశాల మ్యాచ్‌లు తటస్థ వేదికల్లోనే జరుగుతున్నాయి. అయితే తాజా వరల్డ్‌కప్‌లో బంగ్లాదేశ్ మ్యాచ్‌ల విషయంలో తీసుకున్న నిర్ణయంతో పాక్ బోర్డు మరోసారి వివాదాన్ని తెరపైకి తెచ్చింది. క్రికెట్ అభిమానులు మాత్రం రాజకీయాలకు అతీతంగా మ్యాచ్ జరగాలని కోరుకుంటుండగా, ఈ గొడవ చివరకు ఎటు దారి తీస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# టీ20 ప్రపంచకప్ 2026కు దూరం. హర్షిత్ రాణాకు సర్జరీ.. టీమిండియాకు మరో ఎదురుదెబ్బ!

**జనం వాయిస్, స్పోర్ట్స్:**


టీ20 ప్రపంచకప్ 2026కు ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా గాయంతో టోర్నీకి దూరమవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో మోకాలి గాయానికి గురైన హర్షిత్ తాజాగా శస్త్రచికిత్స చేయించుకున్నాడు. గాయం తీవ్రత కారణంగా ప్రపంచకప్‌లో ఆడే అవకాశాలు లేకపోవడంతో బీసీసీఐ అతడిని జట్టు నుంచి తప్పించిన విషయం తెలిసిందే. సర్జరీ అనంతరం ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫొటోను హర్షిత్ రాణా సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. "సర్జరీ విజయవంతంగా పూర్తయింది.



ఇప్పుడు పూర్తిగా కోలుకోవడంపై, మళ్లీ మైదానంలోకి బలంగా రావడంపై దృష్టి పెట్టాను" అని భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. అతడి పోస్ట్‌కు సహచర క్రికెటర్లు, అభిమానులు త్వరగా కోలుకోవాలని కామెంట్ల రూపంలో మద్దతు తెలిపారు. హర్షిత్ రాణా గాయంతో జట్టు సమతుల్యత దెబ్బతినడంతో అతడి స్థానంలో స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌ను సెలెక్టర్లు జట్టులోకి తీసుకున్నారు. యూఎస్‌ఏతో జరిగిన తొలి మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా అనారోగ్యం కారణంగా ఆడకపోవడంతో సిరాజ్‌కు తుది జట్టులో చోటు దక్కింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న సిరాజ్ మూడు కీలక వికెట్లు తీసి టీమిండియా విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. యూఎస్‌ఏపై జరిగిన మ్యాచ్‌లో భారత్ 29 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నీని విజయంతో ఆరంభించింది. ఇక ఫిబ్రవరి 12న ఢిల్లీ వేదికగా నమీబియాతో జరిగే తదుపరి మ్యాచ్‌కు టీమిండియా సిద్ధమవుతోంది. హర్షిత్ రాణా లేని లోటును పూరించేందుకు టీం మేనేజ్‌మెంట్ వ్యూహాత్మక మార్పులతో ముందుకు వెళ్లనుంది.

## ధనుష్‌తో ప్రేమాయణం రూమర్ల మధ్య మృణాల్‌పై మరో హీరో పూల వర్షం..

**జనం వాయిస్, సినిమా:** బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఇటీవలి కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో తరచూ వార్తల్లో నిలుస్తోంది. తమిళ స్టార్ హీరో ధనుష్‌తో ప్రేమాయణం సాగుతోందన్న ప్రచారం ఒకవైపు నడుస్తుండగా.. ఇప్పుడు మరో బాలీవుడ్ యువ హీరో చేసిన పని సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతూ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ ఇద్దరూ ఓ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ అకస్మాత్తుగా గొడుగులో తెచ్చిన పూలతో పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ అక్కడున్న వారినే కాదు.. సోషల్ మీడియాలో వీడియో చూసిన నెటిజన్లను కూడా ఆకట్టుకుంది. అక్కడితో ఆగకుండా అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పై కూడా మరోసారి మృణాల్‌పై పూలు చల్లడంతో ఈ ఘటనలు మరింత చర్చకు దారితీశాయి. ఈ వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ రూమర్లకు మరింత ఊపునిస్తున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు కూడా వచ్చాయి. అయితే ఈ వార్తలను మృణాల్ టీమ్ అధికారికంగా ఖండిస్తూ.. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ రూమర్లు పూర్తిగా చల్లారకపోవడంతో మృణాల్ వ్యక్తిగత జీవితం మరింత ఆసక్తికరంగా మారింది. సిద్ధాంత్‌తో మృణాల్ తరచూ కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు కారణమవుతోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగానే ప్రమోషన్లలో భాగంగా దగ్గరగా కనిపిస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ హిందీతో పాటు తెలుగులో కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 'దో దీవానే షెహర్ మే' చిత్రం ఫిబ్రవరి 20న విడుదలకు సిద్ధమవుతుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా 'డెకాయిట్' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మృణాల్ కెరీర్‌తో పాటు ఆమె వ్యక్తిగత జీవితం కూడా అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## 19 ఏళ్ల వయసులో తల్లిగా నటించింది.




**జనం వాయిస్, సినిమా:**

దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలకు పైగా అగ్రశ్రేణి హీరోయిన్‌గా కొనసాగుతూ, ఇప్పటికీ స్టార్ హీరోల సరసన చేతినిండా సినిమాలతో దూసుకుపోతున్న నటి త్రిష కృష్ణన్. ప్రస్తుతం 42 ఏళ్ల వయసున్నప్పటికీ, ఆమె అందం, గ్లామర్ తగ్గకుండా యువ హీరోయిన్లకు గట్టి పోటీ ఇస్తోంది. చిరంజీవి, ప్రభాస్, ఎన్టీఆర్, విజయ్, అజిత్, సూర్య వంటి స్టార్ హీరోలతో వరుస హిట్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తెలుగులో ప్రభాస్‌తో చేసిన వర్షం సినిమా తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా మారిపోయింది. అయితే చాలా మందికి తెలియని ఆసక్తికర విషయం ఏంటంటే త్రిష సినీ రంగంలోకి పూర్తిగా ఎంట్రీ ఇవ్వకముందే 19 ఏళ్ల వయసులోనే ఒక ప్రకటనలో తల్లి పాత్రలో కనిపించింది. రెండు సంవత్సరాల చిన్నారికి తల్లిగా ఆమె నటించిన ఈ ప్రకటన అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చింది. మోడలింగ్ రంగంలో కెరీర్ ప్రారంభించిన త్రిష తొలినాళ్లలో పలు ప్రకటనల్లో నటిస్తూ గుర్తింపు సంపాదించింది. 1999లో వచ్చిన జోడి చిత్రంలో సిమ్రాన్ స్నేహితురాలిగా చిన్న పాత్రతో తెరంగేట్రం చేసిన త్రిష 2002లో మౌనం పెసియాతే సినిమాతో కథానాయికగా మారింది. ఆ తర్వాత వరుసగా తమిళం, తెలుగులో భారీ విజయాలు సాధిస్తూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తాజాగా తగ్ లైఫ్ చిత్రంలో నటించిన ఆమె ప్రస్తుతం చిరంజీవి సరసన విశ్వంభర సినిమాలో నటిస్తోంది. రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా నిలకడగా కొనసాగుతున్న త్రిష ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారింది.


## వినీత్, మీనా 'రోస్లిన్' ఆన్ ది వే.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే..?

**జనం వాయిస్, సినిమా:** మలయాళం, తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని నటుడు వినీత్ మరో ఆసక్తికర ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ప్రేమదేశం సినిమాతో యూత్‌లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న వినీత్, చివరగా తెలుగులో రంగ్ దే సినిమాలో మెరిశాడు. ఇప్పుడు ఆయన, మీనా ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'సీక్రెట్ స్టోరీస్: రోస్లిన్' స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. సైకాలజికల్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందిన ఈ వెబ్ సిరీస్‌ను దృశ్యం ఫేమ్ జీతూ జోసెఫ్ పర్యవేక్షణలో సుమేశ్ నందకుమార్ దర్శకత్వం వహించారు. ఇటీవల జరిగిన ప్రమోషనల్ ఈవెంట్‌లో మేకర్స్ స్ట్రీమింగ్ డేట్‌ను ప్రకటించారు. ఫిబ్రవరి 27 నుంచి 'రోస్లిన్' స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించారు. అయితే ఇది ప్రసారమయ్యే ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ వెబ్ సిరీస్‌లో సంజనా దీపు స్లిన్ టైటిల్ రోల్‌లో నటించగా, సెంట్రల్ అడ్వర్టైజింగ్ బ్యానర్‌పై మాథ్యూ జార్జ్ నిర్మించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నట్లు సమాచారం. సైకాలజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సిరీస్ కథ, మలుపులు ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.




## బాల నటి నుంచి గ్లామర్ క్వీన్ వరకు

### చిన్న ఛేంజ్‌తో కుర్రాళ్ల గుండెల్లో గూడు కట్టుకున్న యంగ్ హీరోయిన్



**జనం వాయిస్, సినిమా:** బాల నటిగా వెండితెరపై అడుగుపెట్టి, తన అమాయకమైన నటనతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న సారా అర్జున్ ఇప్పుడు గ్లామర్ క్వీన్‌గా మారుతూ యంగ్ ఆడియెన్స్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. చిన్నప్పటి నుంచే సినిమాల వాతావరణంలో పెరిగిన ఈ ముద్దుగుమ్మ, వయసు పెరిగేకొద్దీ తన లుక్‌లో చిన్న చిన్న మార్పులు చేసుకుంటూ పూర్తిగా ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యింది. ముఖంలో అమాయకత్వం అలాగే ఉంచుకుంటూనే, కళ్లలో కనిపించే ఆత్మవిశ్వాసంతో ఇప్పుడు యువత మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదిస్తోంది. కేవలం నటనతోనే కాకుండా, ఫ్యాషన్ మరియు బ్యూటీ స్టైల్‌తో కూడా సారా ప్రత్యేకంగా కనిపిస్తోంది. చాలామంది హీరోయిన్లు కళ్ల అందాన్ని హైలైట్ చేయడానికి నలుపు కాజల్‌ను వాడుతుంటే, సారా మాత్రం బ్రౌన్ కాజల్‌ను తన బ్యూటీ సీక్రెట్‌గా మార్చుకుంది. బ్రౌన్ కాజల్‌తో స్వల్పంగా స్మడ్జ్ చేయడం వల్ల కళ్లకు మృదువైన, సహజమైన లుక్ వస్తుందని ఆమె చెబుతుంది. ఈ చిన్న మార్పే ఆమె లుక్‌కు కొత్త ఆకర్షణను తీసుకొచ్చింది. మేకప్‌లో అతిగా కాకుండా, నేచురల్‌గా కనిపించేలా చూసుకోవడమే తన స్టైల్ అని చెప్పే సారా, చిన్న చిన్న ప్రయోగాలతో తన అందాన్ని మరింత ఆకట్టుకునేలా మార్చుకుంటోంది. ఫ్యాషన్ విషయంలో కూడా సారా అర్జున్ 'సేఫ్ గేమ్' ఆడకుండా కొత్త ప్రయోగాలకు తెరలేపుతోంది. సంప్రదాయ దుస్తులు అయిన చీరలు, అనార్కలీలకు ఆధునిక టచ్ ఇచ్చి ధరించడం ఆమె ప్రత్యేకతగా మారింది. పాతకాలపు క్లాసిక్ అందాన్ని, నేటి ట్రెండీ స్టైల్‌తో మేళవిస్తూ కనిపించే ఆమె లుక్ యువతను ఆకట్టుకుంటోంది. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే, ఫ్యూచరిస్టిక్ డిజైన్స్‌ను అనుసరించడం ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరింత ప్రత్యేకంగా నిలబెడుతోంది. చియాన్ విక్రమ్ నటించిన 'నాన్న' సినిమాలో చిన్నారిగా నటించి గుర్తింపు తెచ్చుకున్న సారా, మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియిన్ సెల్వన్' చిత్రంలో చిన్ననాటి నందిని పాత్రతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందింది. ప్రస్తుతం 'యుఫోరియా' చిత్రంతో మెయిన్ లీడ్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. బాలీవుడ్‌లో రణ్‌వీర్ సింగ్‌తో 'ధురంధర్' చిత్రంలో కీలక పాత్రలో కనిపించడంతో, అన్ని భాషల్లోనూ తనకంటూ ప్రత్యేక ఫ్యాన్‌బేస్‌ను సొంతం చేసుకుంటోంది. ఫ్యాషన్ అంటే కేవలం దుస్తులు మాత్రమే కాదని, వాటిని ధరించే ఆత్మవిశ్వాసమే అసలైన గ్లామర్ అని సారా నమ్ముతుంది. అందుకే ఏ రకమైన ఔట్‌ఫిట్ వేసినా అందులో తనదైన కంఫర్ట్‌ను వెతుక్కుంటుంది. బాలనటి నుంచి గ్లామర్ హీరోయిన్‌గా మారిన ఈ ప్రయాణంలో సారా అర్జున్ చూపిస్తున్న ఆత్మవిశ్వాసం, స్టైల్ నేటి తరం యువతులకు ఒక కొత్త దారిని చూపిస్తోంది.

## అదిరేటి డ్రెస్‌లో అందాల సెగలు.

## హెబ్బా ఏముందబ్బా!



**జనం వాయిస్, సినిమా:** టాలీవుడ్ బ్యూటీ హెబ్బా పటేల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో బాగా యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలతో కుర్రకారును ఆకట్టుకుంటోంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ స్టైలిష్ డ్రెస్‌లో అదిరిపోయే లుక్‌లో కనిపిస్తూ షేర్ చేసిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె అందం, స్టైల్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. 'అలా ఎలా' సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన హెబ్బా పటేల్, తన మొదటి సినిమాతోనే యూత్‌లో విపరీతమైన పాపులారిటీ సంపాదించింది. ఆ చిత్రంలో తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు, మూవీ కూడా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత 'కుమారి 21 ఎఫ్' సినిమాలో నటించి, తన గ్లామర్‌తో యూత్ క్రష్‌గా మారిపోయింది. ఈ సినిమా ఆమె కెరీర్‌లో టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. తర్వాత 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'నాన్న నేను నా బాయ్‌ఫ్రెండ్స్', 'ఈడో రకం ఆడో రకం', 'ఏంజిల్', '24 కిసెస్', 'మిస్టర్', 'ఓదెల', 'ఓదెల 2' వంటి పలు సినిమాల్లో నటించి మెప్పించింది. గ్లామర్ ఉన్నా కూడా స్టార్ హీరోల సినిమాల్లో పెద్దగా అవకాశాలు దక్కకపోవడంతో ఆశించిన స్థాయిలో కమర్షియల్ సక్సెస్ అందుకోలేకపోయింది. అయినా సరే తనదైన గుర్తింపుతో ఇండస్ట్రీలో నిలబడింది. సినిమాల విషయానికి వస్తే కొంత గ్యాప్ వచ్చినా, సోషల్ మీడియాలో మాత్రం హెబ్బా పటేల్ క్రేజ్ మాత్రం తగ్గడం లేదు. తరచూ స్టైలిష్ డ్రెస్సుల్లో ఫొటోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తోంది. తాజా ఫొటోల్లో ఆమె గ్లామర్, కాన్ఫిడెన్స్ మరింత స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఈ ఫొటోలు షేర్ అయిన క్షణాల్లోనే వైరల్‌గా మారాయి. అభిమానులు కామెంట్ల రూపంలో హెబ్బా అందాన్ని తెగ పొగుడుతూ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు.

Printed, Published and Owned by **GATTU MAHESH,** Printed at **M R PUBLICATIONS,** # 6-3-1880, Vanasthalipuram, Rangareddy, Telangana, 500070, **EDITOR: GATTU MAHESH, DYNAMIC JANAMVOICE PUBLICATIONS, 2-80/A,** VILL: ADAVISRIRAMPUR, MANDAL: MUTHARAM, DIST: PEDDAPALLI, TELANGANA , 505184. **RNI NO: TGTEL/26/A0383,** CELL: 8008398069, MAIL ID: honeyassociatesmnt@gmail.com